## క్లుప్తంగా

### దెబ్బతిన్న పంటల పరిశీలన

**బి.కోడూరు :** మండలంలోని రామసముద్రం, బి.కోడూరు, మున్నెల్లి రైతుభరోసా కేంద్రాల పరిధిలో బుధవారం మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారి టి.కౌశిక పరిశీలించారు. మండలంలో 308 హెక్టార్లలో వరి, 27.8 హెక్టార్లలో మినుము, 3 హెక్టార్లలో కంది, 55 హెక్టార్లలో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రాథమిక పంట నష్టం నివేదికలను ఉన్నతాధికారులకు పంపించామన్నారు. రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా చెక్కును అందిస్తున్న బ్యాంకు మేనేజర్ నీలావతి

**దువ్వూరు :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు గుడిపాడు మేనేజర్ కానాల నీలావతి పేర్కొన్నారు. మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన కువెండ్ల మహ్మద్ రఫి అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా కింద రూ.2లక్షలు చెక్కును బుధవారం బ్యాంకులో మేనేజర్ అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మృతుడు మహ్మద్ రఫి బ్యాంకులో రూ.436 చెల్లించి ప్రధాన మంత్రి జీవన జ్యోతి చేయించుకున్నాడని, అతను మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ.2లక్షలు అందాయని చెప్పారు. ఖాతాదారులు అందరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శివప్రసాద్, రవికుమార్ పాల్గొన్నారు.

### రైతులను ఆదుకోవాలి

**పోరుమామిళ్ల :** మిచాంగ్ తుఫాన్ కారణంగా మండలంలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరి కోసి ధాన్యం కల్లాల్లో ఆరబెట్టగా తుఫాన్ ధాటికి ధాన్యం తడిసిపోయింది. మండల వ్యవసాయాధికారి వరహరికుమార్ బుధవారం సంచర్ల పంచాయతీలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గింజ మొలకెత్తకుండా ఉప్పునీటి ద్రావణం పిచికారి చేయాలని సూచించారు. తుఫాన్‌తో దెబ్బతినిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చిన్నాయపల్లె, సిద్దవరం, చల్లగిరిగెల, మంగనపల్లె, కొండుగారిపల్లె, కిష్టంపల్లె గ్రామాలు తిరిగి నేలపాలైన వరిపైరు చూశామని, పంట రాదని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ నాయకులు మస్తాన్, రవి, కేశవ తదితరులు విజ్ఞప్తి చేశారు.

### ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

**కాశినాయన :** అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఎంపీడీఓ మైథిలి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నరసాపురంలోని స్త్రీశక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య ఉండే గ్రామాలను గుర్తించి అవసరమైన నివేదికలు తయారు చేయాలన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీడీఓ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం అన్నిశాఖల అధికారులు తమ నివేదికలను శాఖల వారీగా చదివి వినిపించారు. మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యఆచారి, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఎస్‌పీడీసీఎల్, పీఆర్ ఏఈలు సందీప్, రాజమౌళి, బాలపుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, కో–ఆప్షన్ మెంబర్ వలి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆప్కాబ్ చైర్ పర్సన్ ఝాన్సీ, రోటరీ క్లబ్ మెంబర్లు

**చాపాడు :** సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి. రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లేల ఝాన్సీ పేర్కొన్నారు. స్థానిక సీబీఐటీ కాలేజీలో బుధవారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. రక్తదాన శిబిరానికి యువత ముందుకొచ్చి రక్తాన్ని దానం చేయటం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను తరచూ చేపట్టాలని సూచించారు. అనంతరం 100 సీబీఐటీ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, సీబీఐటీ ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు సాధు గోపాలకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, కేటీ రవి కుమార్, క్లబ్ సెక్రెట రి గజ్జల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను స్మరించుకోవాలి

**ప్రొద్దుటూరు :** కేవలం వర్ధంతి రోజున, జయంతి రోజున కాకుండా ఆయన సేవలను గుర్తించి ఏడాడి పొడవునా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పాతబస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల ప్రజలు నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కోనేటి సునంద, కామిశెట్టి బాబు, జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు గోసా మనోహర్, ఎమ్మార్పీఎస్ సుధాకర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పన్నీటి కాశయ్య, కౌన్సిలర్లు సత్యం, కమాల్ పాల్గొన్నారు.

■ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మురళీ ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల చిన్న ఓబన్న, జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడు సంగటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు నివాళి అర్పించారు. ఏపీ దళిత సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లె యల్లయ్య మాదిగ, మానవ హక్కుల సంఘం సభ్యులు మేకల వెంకటన్న, ఎస్సీ జన సంఘం అధ్యక్షుడు పూజా పెద్దరాజు, జైభీమ్ పార్టీ నాయకులు గడ్డం నరసింహులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు ఘన నివాళి**



ప్రొద్దుటూరు : అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు



బద్వేలు: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

**ప్రొద్దుటూరు కల్చరల్ :** భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు బుధవారం మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.చంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల శేఖర్, రాష్ట్ర కోశాధికారి జెల్లి ఓబులేసు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెహోవా, బీసీ సమాఖ్య ఉపాధ్యక్షుడు దేవానంద్, రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు బండి శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి దావీదు, పురుషోత్తం, పుల్లయ్య పాల్గొన్నారు.

■ బీజేపీ నాయకులు పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు చలపతిరావు, బీజేపీ ఎస్టీమోర్చా పట్టణఅధ్యక్షుడు రామయ్య, కార్యదర్శి వెంకటనారాయణ పాల్గొన్నారు.

**కారణజన్ముడు అంబేద్కర్**

**బద్వేలు అర్బన్ :** భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దశ, దిశ నిర్దేశించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కారణజన్ముడని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక నెల్లూరురోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు ఘనసీయమని, దళితవర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. సగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంటరమణమ్మశీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, కౌన్సిలర్లు బిజ్జంరమణ, నారాయణరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, అనిల్, రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, పూలే ఆశయసాధన సమితి చైర్మన్ బి.గురుమూర్తి, అంబేద్కర్ భవన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జకరయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య, పంచాయతీ రాజ్ ఈఈ నాగరాజు, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ, మున్సిపల్ కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక పాత్ర**

**పోరుమామిళ్ల :** భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కీలక పాత్ర నిర్వహించారని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణరెడ్డి, మానవ హక్కుల సంఘం అధ్యక్షులు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

**అట్లూరులో..**

**అట్లూరు :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు పొత్తపిరమాదేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ సుజాతమ్మ, ఎంఈఓ విలియంరాజు, పలుశాఖల అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**

**బ్రహ్మంగారిమఠం :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**

**కలసపాడు :** మండల కేంద్రమైన కలసపాడులో బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయసాధన కమిటీ సభ్యులు పగిడిథామస్, పి.అంబేద్కర్, ఒ.సత్యం, ఒ.ప్రభాకర్, ఓబులేసు, రామ్మోహన్, ప్రవీణ్, డేవిడ్, శ్రీను, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు కల్చరల్ : నివాళి అర్పిస్తున్న షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు



పోరుమామిళ్ల : నివాళి అర్పిస్తున్న నాయకులు



కలసపాడు: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆశయసాధన కమిటీ సభ్యులు

# ఎమ్మెల్యే ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం

**ప్రొద్దుటూరు :** ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆస్తులపై శ్వేత పత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి తెలిపారు. స్థానిక రాచమల్లు వారి రాజన్న భోజనం క్యాంటిన్ వద్ద జింకా విజయలక్ష్మి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కేవలం వ్యక్తిగత కక్షతోనే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలు చెప్పినట్లు ఎమ్మెల్యేకు వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని నిరూపించాలని కోరారు. మీనాపురం వద్ద ఉన్న భూమి, కొర్రపాడు రోడ్డులో స్థలం, సొంత ఇల్లు ఉన్నాయన్నారు. టీడీపీ నేతలు రూ.150 కోట్లు తీసుకుని గురువారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తే ఎమ్మెల్యే ఆస్తులను మీకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం ముందుకు సాగుతోందన్నారు. కేవలం ఓర్వలేని తనంతోనే ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు గుమ్మళ్ల పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి

# ఆకట్టుకున్న కవితాగోష్టి

**పోరుమామిళ్ల:** పోరుమామిళ్ల చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన భైరవేశ్వరస్వామి ఆలయంలో విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు బుధవారం పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేదపండితులు గణపతిపూజతో మొదలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. రాయల సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్‌వి రామకృష్ణ అధ్యక్షతన కవితాగోష్టి కొనసాగింది. కవితాగానంలో మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతారావు, పుట్టపర్తి సాహితీ పీఠం అధ్యక్షులు జింకా సుబ్రమణ్యం, కవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, సర్పంచ్ సుధాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభంజన్‌కుమార్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. కవులను రాయలసేవా సమితి అధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు, సభ్యులు బాలచంద్ర, వెంకటసుబ్బయ్య శాలువా, పూలదండలతో సన్మానించి, జ్ఞాపికలు ఇచ్చారు.



కవితాగానంలో పాల్గొన్న హనుమంతారావు, జింకా సుబ్రమణ్యం తదితరులు

# కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**బ్రహ్మంగారిమఠం :** ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకూ మండల వ్యాప్తంగా జరిగే కులగణన సర్వేకు ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కులగణన సర్వేపై ప్రజా ప్రతినిధులు, వివిధ కులాల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపీ ప్రభుత్వం ఇప్పుడు కుల గణన కార్యక్రమం చేపడుతోందన్నారు. ప్రతి ఇంటి దగ్గరకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలి, ప్రజాప్రతినిధులు సైతం అధికారులు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు జాన్సన్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం, ఉప ఎంపీపీ రాజానాయుడు, ఈఓపీఆర్డీ జాన్ కెనడా తదితరులు పాల్గొన్నారు.

**కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టాలి**

**దువ్వూరు :** కులగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, తహసీల్దార్ రమకుమారి తెలిపారు. దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయంలోని సభాభవనంలో బుధవారం కులగణనపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన అసమానతలను తొలగించేందుకు కులగణన సర్వే చేపట్టినట్లు తెలిపారు. క్లస్టర్ల వారిగా ఈ సర్వే జరుగుతుందని, ఒక గ్రామంలో రోజుకు 15 ఇళ్లు మాత్రమే సర్వే చేయాలని, కుటుంబంలోని సభ్యులందరి వివరాలను ఈ సర్వేలో పొందుపరచాలన్నారు కార్యక్రమంలో సచివాలయాల ఇబ్బంది, వీఆర్‌ఓలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వీరనారాయణరెడ్డి

# సామాజిక, ఆర్థిక పురోభివృద్ధి కోసం కులగణన

**మైదుకూరు :** అన్ని కులాల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధిని తెలుసుకునేందుకే ప్రభుత్వం కులగణనను చేపట్టిందని మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కులగణనపై మండల, మున్సిపాలిటీ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్ర మాట్లాడుతూ కులాల వారీగా జనాభా వివరాలను తెలుసుకునేందుకు, ప్రతి కులం ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని సంక్షేమ ఫలాలను అందని వారికి అందించేందుకు కుల గణనను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం అందించేందుకు ఈ కులగణన ఎంతో తోడ్పడుతుందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించి, వారి అభివృద్ధికి పాటుపడేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి, ఎంపీడీఓ ఏపీ రమణారెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం కట్టుబడి ప్రభుత్వం సంక్షేమ పరంగా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రమంతా ఒకే రకమైన పథకాలను రూపొందిస్తే అవి కొన్ని కులాలకు అందవని, అందువల్లే కులాల వారీగా వారి అభివృద్ధికి పథకాలు అమలులో మార్పు చేసేందుకు కులగణన చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 9 నుంచి కులగణన మొదలవుతుందని, మండలం, మున్సిపాలిటీలో కులగణనపై ప్రజల్లో ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సమావేశంలో పాల్గొన్న వారికి సూచించారు. సమావేశంలో ఎంపీపీ థామస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున, ఈఓపీఆర్డీ సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర

### కులగణనలో పట్రా అని రాయాలని అధికారులకు వినతి

**బ్రహ్మంగారిమఠం :** కులగనణ సర్వేలో మండలంలో ఉన్న పట్రా నాయుడు వారికి పట్రా కులం అని నమోదు చేయాలని ఆ కుల సంఘం నాయకులు రాజానాయుడు, రామానాయుడులు బుధవారం ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్రా కులస్థులకు విద్యుత్ రాయితీ ఇచ్చారని ఇది చాలా మందికి వర్తించటం లేదన్నారు. కులగనణ సర్వేలో పట్రా కులాల వారికి గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ఘనంగా కాలేషాపీర్ మస్తాన్‌వల్లి వార్షికోత్సవం

**కలసపాడు :** మండలంలోని మహానందిపల్లె గ్రామంలో వెలసిన కాలేషాపీర్ మస్తాన్‌వల్లి బాబా దర్గా 4వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేషాపీర్ మస్తాన్‌వల్లి బాబా సమాధిని పూలతో అలంకరించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బండలాగుడు పందెం నిర్వహించారు. పందెంలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.8 వేలు, రెండవ బహుమతి రూ.5 వేలు, మూడవ బహుమతి రూ.3 వేలు, నాల్గవ బహుమతి రూ.2 వేలు, ఐదవ బహుమతి రూ.1000లను నిర్వాహకులు అందజేశారు.



విజేతలకు బహుమతిని అందజేస్తున్న నిర్వాహకులు

### • భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

**పోరుమామిళ్ల :** పోరుమామిళ్ల పట్టణం బుధవారం సాయంత్రం అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం వైభవంగా జరిగింది. కేరళ బ్యాండుబృందం, కర్నాటక నుండి కాంతారా వేషధారుల నృత్యాలు, కోలాట, భజన బృందాలతో, డిస్కో సౌండ్ సిస్టంతో పట్టణం శోభిల్లింది. అంబేద్కర్ సర్కిల్ నుండి పట్టణ శివారులోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ఆవరణలోని అయ్యప్ప గుడి వరకు సాగిన ఈ మహాప్రదర్శన ప్రజలకు విపరీతంగా ఆకట్టుకుంది. ప్రదర్శన వెనుకభాగాన జ్యోతితో అయ్యప్పస్వాములు, వారి వెనుక కన్నెస్వాములు, ఆ వెనుక రథంపై అయ్యప్ప ఉత్సవ విగ్రహం గ్రామోత్సవంలో పాల్గొనగా, ప్రజలు స్వామికి కాయ కర్పూరం సమర్పించుకున్నారు.



రథంపై అయ్యప్పస్వామి



కేరళ బ్యాండు బృందం



జ్యోతితో అయ్యప్పస్వాములు



మండుతున్న కాగడాతో విన్యాసాలు

# సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి

**ప్రొద్దుటూరు :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ తెలిపారు. మండలంలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతీ సచివాలయం పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. మనబడి నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లినిక్‌లు నిర్మించారన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. , గత ప్రభుత్వానికి, జగన్ ప్రభుత్వానికి గల తేడాలను వివరించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోపూరి ప్రశాంతి, ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రమణయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, న్యాయవాది సుదర్శన్, ఎంపీటీసీలు బాషా, బాలగుర్రమ్మ వెంకటేష్, సెల్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు**

**రాజుపాళెం :** పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని రాజుపాళెంలోని సచివాలయం వద్ద బుధవారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల సూచిక బోర్డును నారాయణ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, సర్పంచ్ షాజియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి మాట్లాడుతూ వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాజుపాళెం గ్రామానికి రూ.13,24,91,523 లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంద్రసేనా రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సచివాలయాల కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు గౌసియా, ఈఓపీఆర్డీ షాకీర్ ఆలీఖాన్, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**పోరుమామిళ్ల:** వైఎస్సార్‌సీపీ పాలనలో కుల, మత, పార్టీ బేధాలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని నాయకులు పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్ల మండలం టేకూరుపేట సచివాలయం వద్ద జరిగిన 'మళ్లీ జగనే ఎందుకు' కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ కల్లూరి రమణారెడ్డి మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు జన్మభూమి కమిటీలతో తమ పార్టీ వారికే మేలు చేశారని, ఇప్పుడు జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతున్నదన్నారు. సంక్షేమం, అభివద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకు అందరి ఆశీస్సులు కావాలన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాషా, ఎంపీడీఓ వరప్రసాదరావు, మాజీ సర్పంచ్ బాలిరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వలంటీర్లకు కిట్స్ పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధిని తెలిపే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు.



రాజుపాళెం : వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



ప్రొద్దుటూరు : పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శేఖర్

### సమ్మెను విరమింపజేయాలి

**ప్రొద్దుటూరు :** ఇండేన్‌గ్యాస్ ప్లాంట్‌కు సంబంధించి గ్యాస్ లారీ యాజమాన్యాల సమ్మెను విరమించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుంచి గ్యాస్ లారీ యాజమాన్యాలు సమ్మె చేస్తున్నాయన్నారు. దీని వల్ల ప్రజలు గ్యాస్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సివిల్ సప్లయ్ అధికారులు, గ్యాస్ లారీ యాజమాన్యాలతో మాట్లాడి సమ్మె విరమించేలా అధికారులు కృషి చేయాలని కోరారు.

### శేష వాహనంపై దేవ దేవుడు

**పులివెందుల టౌన్ :** పట్టణంలోని శ్రీవెంకటరమణ స్వామి ఆలయంలో ఐదు రోజులుగా జరుగుతున్న అష్ట బంధన మహా కుంభాభిషేక కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవ దేవుడైన కలియుగ వెంకటరమణుడు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో బీవీఎస్ఆర్ లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమాని బి.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామోత్సవంలో సతీసమేత వెంకటరమణ స్వామి